
# ది రిటర్న్

శాలివాహన



**ప్రకృతి వనంలో ఆహార సముపార్జనకై తిరిగి, తిరిగి పశుపక్ష్యాదులు గూళ్ళకు తిరిగి చేరేవేళ...**

జీవన సంధ్యలో ఉన్న రామారావు ప్రాక్పశ్చిమ దేశాలను కలుపుతున్న లోహ విహంగం రాకకై హైదరాబాదు విమానాశ్రయంలో ఎదురు చూస్తున్నాడు.

దూరంగా విమానం ల్యాండ్ అవుతున్న శబ్దం. రన్‌వే నుండి లోపలికి వచ్చే గేట్ దగ్గర చాలామంది గుమికూడి ఉన్నారు. అందరి ముఖాల్లోనూ ఆతృత. విమానం నుండి దిగి వచ్చే తమవారిని ఎప్పుడెప్పుడు చూద్దామా అనే ఉత్కంఠ.

చూస్తుండగానే గేటు దగ్గర గుంపు పెద్దదైంది. రామారావు చివరికి నెట్టివేయబడ్డాడు.

చివరినుండీ, మోకాళ్ళమీద నిల్చుని గేట్ వేపు చూస్తున్నాడు రామారావు.

ఎవరెవరో వస్తున్నారు. తమ వాళ్ళను దగ్గరకు తీసుకొని ఆప్యాయంగా పలకరిస్తున్నారు. కానీ తనవేపు ఎవరూ రావటం లేదు. అసలు కృష్ణ వస్తాడా? కృష్ణను తను గుర్తుపట్టగలడా?

ఎప్పుడో పన్నెండేళ్లాయె, తను వాడిని చూసి. అప్పుడూ ఇప్పటిలా కృష్ణా పుష్కరాలు జరుగుతున్నాయి. నెల రోజులు శలవు మీద భార్యా, బిడ్డలతో వచ్చాడు శంకరం అమెరికా నుండి.

“నాన్నా రిటైరైనావుగా! అమ్మ కూడా మనల్ని వదిలి పోయింది. వంటరిగా ఏం వుంటావ్! మాతోపాటు వచ్చేయరాదా?”

అప్పుడన్న ఆ మాటల్ని మళ్ళీ మళ్ళీ అంటూనే ఉన్నాడు శంకరం ఫోన్ చేసినప్పుడల్లా.

కానీ తనే ఏమీ చెప్పలేకపోతున్నాడు. కారణం?

పార్థివ్ మనసులో మెదిలాడు.

అవును. పార్థివ్ అదృష్టవంతుడు. పిల్లలిద్దర్నీ డాక్టర్లను చేశాడు. వాళ్ళిద్దరూ కెనడా వెళ్ళి స్థిరపడ్డారు. పార్థివ్ కూడా రిటైరయ్యాక భార్యతోసహా కెనడా వెళ్ళి పిల్లలదగ్గరే ఉంటున్నాడు.

మరి, తన ఒక్కగానొక్క కొడుకు శంకర్ దగ్గరకు ఎందుకు వెళ్లలేకపోతున్నాడు తను? కోడలు సరిగా చూడదని భయమా? కానీ.. కోడలు అలాంటిది కాదు. తనని ఆదరిస్తుందన్న నమ్మకం తనకుంది. మాతృదేశం వదలి వెళ్ళటానికి సెంటిమెంట్ అడ్డొస్తుందా? అయినా కాకపోయినా తను అక్కడికి వెళ్ళి ఏం చేయాలి? ఇక్కడే వుండిపోతే ఏమవుతుంది?

రామారావుకు జగన్నాథం గుర్తు వచ్చాడు. జగన్నాథం కూడా పార్థివ్‌లాంటి మిత్రుడే. అయితే అతనికి సంతానం లేదు. దగ్గర బంధువు బిడ్డను దత్తత చేసుకుని చదువు చెప్పించాడు. ప్రసాద్ అతని పేరు. ప్రసాద్ చదువు పూర్తిచేసుకొని యం.యస్. చేస్తానంటూ స్టేట్స్‌కు వెళ్ళిపోయాడు. వెళ్ళినవాడు మళ్ళీ తిరిగి రాలేదు. అక్కడే వివాహం చేసుకుని అక్కడే స్థిరపడిపోయాడు.

దత్తత సమయంలో జగన్నాథం అతనిపేర రాసిన ఆస్తినంతటినీ అమ్మి, తనతో తీసుకు వెళ్ళాడు. గజన్నాథం ఆలన, పాలన గురించి పట్టించుకోలేదు. ఓపిక ఉన్నంతవరకూ జగన్నాథం ఒంటరిగానే కాలం గడిపి, హఠాత్తుగా తనువు చాలించాడు. గుప్పెడు మెతుకులు ఉడకేసి పెట్టే దిక్కులేక, పిలిస్తే పలికే తోడు లేక దీనమైన స్థితిలో కన్ను మూశాడు. రామారావే చొరవ తీసుకుని ప్రసాద్‌కు కేబుల్ పంపాడు, వచ్చి తండ్రి అంత్యక్రియల్ని జరిపి పొమ్మని. ప్రసాద్‌కు అదేమంత అవసరమైన కార్యక్రమంలా తోచలేదేమో!

“ఈ భాగ్యానికి ఇంత దూరం నుండి నేను రావాలా? బాడీని క్రిమేట్‌చేసి కాసింత బూడిదను పంపండి” అంటూ తిరుగు కేబుల్ పంపాడు.

కన్న తండ్రి కాకపోవచ్చు. పెంచిన ప్రేమానురాగాలు పెనుబంధాలుగా అనిపించక పోవచ్చు. కానీ తన ఉన్నతికి కారణమైన జగ

**(మిగతా 34 వ పేజీలో చూడండి)**

న్నాథంపై మానవ సహజమైన జాలి కూడా చూపక, అతని అంతిమ సంస్కారానికి కూడా రాలేకపోయిన ప్రసాద్ ప్రవర్తన, అతని జవాబు తీరూ రామారావు మనసుపై పెనుఘాతాన్ని వేసింది. మానవ జీవిత పరమార్థాన్నే ప్రశ్నించి నట్లయింది.

ఈ నేపథ్యంలోనే ఇటీవల శంకర్ ఫోను చేసినప్పుడు ఒంటరి జీవితానికి స్వస్తి చెప్పాలనే తన అభిప్రాయాన్ని సూచించాడు. అందుకే నేమో, ఇప్పుడు కృష్ణ వస్తున్నది తనను అమెరికా తీసుకువెళ్లటానికి. రామారావు నవ్వుకున్నాడు. ఎక్కడి అమెరికా, ఎక్కడి తను?

నలభై ఏళ్ళ క్రితం. పుట్టి పెరిగిన పల్లెటూరిని వదిలి వచ్చేటప్పుడు కూడా ఇప్పటిలాగానే నవ్వుకున్నాడు రామారావు.

ఆనాటి గుంటూరు జిల్లాలోని ఒక మారుమూల కుగ్రామం రామారావు స్వస్థలం. ఆ వూరికేగాదు, ఆ చుట్టుప్రక్కల గ్రామాలన్నింటికీ అతనొక్కడే గ్రాడ్యుయేటు అప్పట్లో. పట్టా చేతబుచ్చుకొని, పిత్రార్జితమైన పట్టా భూముల్లో మంచివాటిని విక్రయించి, తల్లితోసహా ఊరు వదిలి వచ్చాడు. అక్కడా, అక్కడా చిన్నచిన్న ఉద్యోగాలు చేసి చివరికి హైదరాబాదు వచ్చి స్థిరపడ్డాడు. ఇప్పుడు దేశాన్నే వదిలి వెళ్ళటానికి సిద్ధపడుతున్నాడు.

ఒక్కగానొక్క సంతానం శంకరే. కంప్యూటర్ రంగంలో పి.జి. పూర్తిచేసి, స్టేట్స్‌లో స్థిరపడి, తనని శేషజీవితం సుఖంగా గడపటానికి అక్కడికి ఆహ్వానిస్తున్నాడు. వెళ్ళకుండా ఎలా ఉండటం? ఉంటే జగన్నాథంలా తనూ..?

"తాతయ్యా" అంటూ తనను చుట్టుకుని ఊపుతున్న కుదుపుకు తుళ్ళిపడ్డాడు రామారావు. పాతికేళ్ళ యువకుడు, స్ఫురద్రూపి మిలమిలలాడుతున్న కళ్ళతో తనను కౌగిలించుకొని ఉన్నాడు. రామారావు ప్రశ్నార్థకంగా చూశాడు.

"నన్ను గుర్తు పట్టలేదా తాతయ్యా?"

"ఎలా గుర్తుపట్టానురా ఎన్నేళ్ళయింది నిన్ను చూసి?"

"నిన్ను నేను చూసి కూడా, అన్నే ఏళ్ళు అయిందికదా, మరి నేను మిమ్మల్నెలా గుర్తించాను?"

"నీ విషయం వేరురా. ఉరుకులు, పరుగులతో వేగాన్నే జయిస్తున్న ప్రాయం నీది. పన్నెండేళ్ళ కిందటి పోలికలు లేవు నీలో. ఎంత మార్పో, ఏమి పరిణామమో! కానీ నా సంగతో? చివరి అంకంలో ఉన్నవాడ్నిగదా! ఈ వయసులో శరీరంలో పెద్దమార్పులు కనిపిం

## ది రిటర్న్

*(30 వ పేజీ తరువాయి)*


చవు. అందుకే నన్ను గుర్తించగలిగేవు."

తాతగారి విశ్లేషణ కృష్ణకు నచ్చింది.

"లగేజి వచ్చిందేమో వస్తానుండు తాతయ్యా" అంటూ వెళ్ళిపోయాడు కృష్ణ.

ఒకందుకు రామారావుకు చాలా తృప్తిగా ఉంది. మనవడు స్టేట్స్‌లో పెరిగినా తెలుగు చక్కగా మాట్లాడుతున్నాడు. ఎక్కడా విదేశీ యాస లేదు. అదే కృష్ణతో అన్నాడు, టాక్సీ ఎక్కుతూ.

కృష్ణ నవ్వాడు. "మేముండేది స్టేట్స్‌లో ఒక ప్రత్యేకమైన కాలనీ తాతయ్యా. అందులో తెలుగువాళ్ళున్నారు. తెలుగు గుళ్ళున్నాయి.



### అతి పెద్ద గుమ్మడికాయ

*ప్రపంచంలోనే అతిపెద్ద గుమ్మడికాయ ఒహియోలో ఉంది. 1,370 పౌండ్ల బరువు గల ఈ గుమ్మడికాయ జెర్రీరోజెస్ అనే రైతుకి చెందింది. ఒహియోలో ప్రతి సంవత్సరం గుమ్మడికాయల ఉత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా గత ఏడాది అక్టోబర్‌లో జెర్రీరోజెస్ తన పొలంలో పండిన గుమ్మడికాయని తెచ్చి ప్రదర్శనలో ఉంచిన దృశ్యమిది. ఇంతవరకూ ఇదే ప్రపంచంలోని అతి పెద్ద గుమ్మడికాయగా గుర్తింపు పొందింది.*

తెలుగు నేర్పే బళ్ళున్నాయి. హిందూ సాంప్రదా యాన్ని సంస్కృతిని ప్రతిబింబించే ఆచార వ్యవ హారాలూ ఉన్నాయి. చిన్న వయసు నుండే వ్యాయామం, ప్రాణాయామం, ధ్యానం నేర్పే శిక్షణా తరగతులూ ఉన్నాయి. డాడీ అంటుంటారు. 'మన తెలుగు పల్లె వాతావర ణమంతా ఇలాగే ఉంటుంది' అని. అందుకే మిమ్మల్ని అక్కడికి తీసుకు రమ్మని నన్ను పంపారు."

ఇంటికి చేరగానే కృష్ణ స్నానం ముగించు కొని, ప్రాణాయామం చేస్తూ కూర్చున్నాడు. మనవడి అలవాటుకు ముచ్చటేసింది రామారావుకు.

"మనం వీసా త్వరగా వచ్చేటట్లు చూడాలి తాతయ్యా" అన్నాడు కృష్ణ భోజనం ముగించుకొని.

"అవునురా ఇంకొక పని కూడా ఉంది. ఈ ఇంటిని అమ్మకానికి పెట్టాలి. నేను వెళ్ళి అడ్వకేట్‌ని కలిసి అన్ని ఏర్పాట్లు చూడమని చెప్పి వస్తాను."

"ఈ పనులన్నీ పూర్తి కావటానికి టైం పడుతుంది కదా! ఈ లోగా నేను సిటీ అంతా చూస్తాను."

"సిటీ తర్వాత చూద్దువుగాని, ముందు మన స్వంత ఊరును, అక్కడ అమ్మగా మిగిలిన మన పొలాల్ని చూడాలి నీవు. వీలైతే ఆ పొలాల్ని కూడా అమ్మే ఏర్పాటు చేద్దాం" దేశం విడిచి వెళ్ళే ముందు పుట్టి పెరిగిన ఊరిని చివరిసారిగా చూడాలనే తన అభిమతాన్ని వ్యక్తం చేస్తూ అన్నాడు రామారావు.

మర్నాడే బయలుదేరారు తాత మనవడు తమ సొంత ఊరికి. పది గంటల ప్రయాణం తర్వాత గమ్యం చేరారు.

వీరిద్దర్నీ మార్చి, మార్చి చూడసాగారు ఆ ఊరి జనం. రామారావు ఊరుని ఆశ్చర్యంగా చూస్తున్నాడు. తన చిన్ననాటి ఊరు కాదది. ఎంతో మారింది. పూరిపాకల స్థానంలో చాలా డాబాలు లేచాయి. ఇరుకుగా, గలీజుగా ఉండే గల్లీలు సిమెంటు రోడ్లతో తీర్చిదిద్దినట్లున్నాయి. తనకు ఇంకా పరిచయమున్న ఒకరిద్దరి ఇళ్ళు ఎటువేపు ఉన్నాయో గుర్తించలేకపోతున్నాడు. చివరికి 'గంగయ్యగారిల్లు ఎటు బాబూ' అని అడిగి, అతను సూచించిన ఇంటికి వెళ్ళారిద్దరూ.

ముగ్గుబుట్టలాంటి తలతో, ముడుతలుపడ్డ శరీరంతో మంచంలో కూర్చుని ఉన్న గంగయ్యను పలకరించాడు రామారావు. 'వీడు నా మనవడు కృష్ణ' అని పరిచయం చేశాడు.

లోపల్నుండి ఇరవై ఏళ్ళ అమ్మాయి రెండు కుర్చీలు తెచ్చి వేసింది. పెద్ద గ్లాసుల్తో దాహం అందించింది.

చిన్ననాటి స్నేహితుడు కనిపించినందుకో ఏమో! గంగయ్య కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి. పై గుడ్డతో కళ్ళు తుడుచుకుంటూ అన్నాడు గంగయ్య, "రాముడూ నీవు అదృష్టవంతుడి వోయ్. ఈ ఊరు వదిలి బాగుపడ్డావు. నంది కొండ కాల్వ వస్తుంది, పొలాలన్నీ బంగారం పండుతాయి అని ఆశతో ఎదురుచూస్తూ

ఊరును కనిపెట్టుకొని ఉన్నాం మేము. కాల్వ వచ్చింది కానీ, కాల్వలో నీరు మాత్రం లేదు. ఆమడ దూరంలోనే ఆవిరైపోయివాయి. కరువు కోరల్లో చిక్కి, అప్పుల సంకెళ్ళలో నలిగి ఆత్మహత్య చేసుకున్నాడు నా కొడుకు. ప్రభుత్వం ఏదో నష్టపరిహారం ఇస్తుందన్నారు. నందికొండ నీటిలాగా అది మా దాకా రానేలేదు. అదిగో మీకు దాహం ఇచ్చింది ఆ పిల్ల పెళ్ళికెదిగిన నా మనవరాలు నీల."

రామారావుతోపాటు కృష్ణ కూడా గంగయ్య మాటలకి కరిగిపోయాడు. వార్తాపత్రికల్లో చది విన రైతుల ఆత్మహత్యల వెనుక దాగిన విషా దాన్ని ఇప్పుడు కళ్ళారా చూస్తున్నాడు. ఊళ్ళోని చాలామంది రైతుల గాథలు ఇంచు మించు ఇలాగే ఉన్నట్లు గ్రహించాడు కృష్ణ.

ఇన్ని కష్టాలనుభవిస్తున్నా ఈ ఊరు జనం తమని తాము బాగుపరచుకోటానికేమీ ప్రయ త్నించరా? అదే అడిగాడు గంగయ్యను.

"ఏం చేస్తారు బాబూ! ఏ మహానాయకుడో వచ్చి నందికొండ నీరు మా ఊరు పొలాలకూ అందేటట్లు చేస్తారని ఎదురు చూస్తున్నారు."

"అంతవరకూ ఊరకుండటమేనా?"

"చేసేందుకేముంది. బోర్లు వేయించినా నీరు పడందే" గంగయ్య జవాబుకు కృష్ణ విషాదంగా నిట్టూర్చాడు.

గంగయ్యగారింటికి ఎవరో వచ్చారని, చూడటానికి ఊళ్ళోనివాళ్ళు చాలామంది వచ్చారు. వారితో కృష్ణ కబుర్లలో పడ్డాడు.

భోజనాలైనాక కృష్ణ కొందరు కుర్రకారుతో కలిసి ఊరి పొలాలు చూడటానికి వెళ్ళాడు.

చీకటి పడే వేళకు అందరూ ఇల్లు చేరారు. వారిలో కొత్త ఉత్సాహం ఏదో పరవళ్ళు తొక్కటం గమనించాడు రామారావు.

వారంతా తమ ఉత్సాహాన్ని గంగయ్యతో పంచుకున్నారు.

"అమెరికాలో ఇక్కడిలాగే దేవాలయాలు చాలా ఉన్నాయట. వెంకటేశ్వరస్వామి గుడి, గణపతి గుడి ఉన్నాయట," "కృష్ణ మన ఊరి శివాలయంలో కూర్చుని చాలాసేపు ధ్యానం చేశాడు. అలా చేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుందిట" "మన ఊరి బయట చిలకలేరు ఉందికదా, ఆ నీరు ఎంతో తీయగా ఉన్నాయని మెచ్చుకున్నాడు"

"అవును తాగటానికి ఆ నీరే తెచ్చుకుంటాం గదా" అన్నాడు గంగయ్య.

"ఆ నీటిని మీ వ్యవసాయ భూములకు మళ్లించవచ్చు గదా" కృష్ణ సూచించాడు.

"అది అంత తేలిక కాదు బాబూ! ఆ వాగు చాలా దిగువలో ఉంది. పొలాలన్నీ మెరకలో ఉన్నాయి."

"అయితే మాత్రమేం? ఎత్తిపోతల పథకమంటూ వినలేదా?"

"విన్నాం కానీ ఎవరూ ముందుకు రారు. వచ్చేవాడిని నీరు కారుస్తారు జనం. అందుకే ఎవరూ ఆ పనికి పూనుకోలేదు."

"మీరంతా సహకరిస్తానంటే నేను పూను కుంటాను ఏమంటావ్ తాతయ్యా?" రామా రావు వేపు చూశాడు కృష్ణ.

"మరి మన ప్రయాణం?" రామారావు మనవడిని ప్రశ్నించాడు.

"డాడీతో మాట్లాడండి తాతయ్యా" అంటూ జేబులో నుండి సెల్ ఫోను తీశాడు కృష్ణ.

"శంకరం! కృష్ణ వచ్చాడ్రా. నన్ను తనతో రమ్మంటున్నాడు. కానీ" ఏం చెప్పాలో తోచలేదు రామారావుకు.

రామారావు చేతిలో నుండి సెల్‌ను లాక్కున్నాడు కృష్ణ. "డాడ్! తాతయ్య రావటా నికి ఇష్టపడడం లేదు. నేనూ బలవంత పెట్ట దల్చుకోలేదు. నేనా? నేనూ రాడం లేదు. తాత య్యకు తోడుగా ఉంటాను. ఏం చేసేదేమిటి? నేను చేయడానికెంతో ఉంది ఇక్కడ. ఈ పల్లె, ఈ వాతావరణం నాకెంతో నచ్చాయి. నీవు చెప్పిన ఈ వూరి శివాలయంలో సాయంత్రం కాసేపు మెడిటేషన్‌లో కూర్చున్నాను. అప్పుడు నా మనోపథంలో సుందర దృశ్యాలు కదిలా డాయి. ఈ ఊరిని, ఈ మనుష్యుల్ని ప్రగతి పథం వైపు నడిపించమని నాకెవరో ప్రబోధించి నట్లయింది. ఆ దృశ్యాలు సాకారమయ్యేదాకా ఉంటా డాడ్.. బై.."

నీల వరండాలోని ట్యూబ్‌లైటు స్విచ్ వేసింది.

✵


వచ్చే సంచిక నుండే ప్రారంభం!

స్నేహ మాధుర్యం

కొత్త సీరియల్



మధురమైన స్నేహానికి, అరమరికలు లేని నిర్మల స్నేహానికి నిర్వచనంగా, అద్భుత కథనంగా నిలిచిన సీరియల్

'స్నేహ మాధుర్యం'

ప్రముఖ నవలా రచయిత్రి

'కోశాపద్మిని'

అందిస్తున్న అక్షర రమ్యత - అపురూపశిల్పం

'స్నేహమాధుర్యం'